AP POSTAL H/RMY/101/2018-20

తెలుగు దినపత్రిక

కోస్తా ఎన్‌కౌంటర్

సంపుటి : 3 సంచిక : 226 | శనివారం, జనవరి 26, 2019 | Contact : 8919754345 | costaencounter@gmail.com Costaencounterofficial | పేజీలు : 4 | వెల : 3/-

Published from Rajamahendravaram, Circulated in East, West Godavari, Vijayawada, Guntur, Visakhapatnam & Srikakulam





జయహో బిసి భజన

బీసిల ఓటు బ్యాంక్ కొల్లగొట్టడమే లక్ష్యంగా.. ప్రధాన పార్టీల వ్యూహాలు. 2019 ఎన్నికల్లో బలమైన అధికారాన్ని.. బలహీనుల అండతో కైవసం చేసుకునేందుకు సాగుతున్న కసరత్తులు. ఇవి ఎపి రాజకీయాలను బీసి జపంతో వేడెక్కిస్తున్నాయి. దీనిపై కోస్తాఎన్‌కౌంటర్ ప్రత్యేక కథనం.

- 27న రాజమండ్రిలో బీసి సదస్సు
- ఎన్నికల ముందు సిఎం చంద్రబాబు వ్యూహం
- జాగో బీసి అంటూ వైసిపి ప్రతి వ్యూహం
- బలహీన వర్గాల ఓట్ల కోసం గాలం
- అధికారమే లక్ష్యంగా ప్రధాన పార్టీల రాజకీయం

కోస్తాఎన్‌కౌంటర్ ప్రత్యేక ప్రతినిధి, రాజమహేంద్రవరం : ఆంధ్రప్రదేశ్‌లో బీసి భజన కార్యక్రమానికి తెర లేచింది. అధికార తెలుగుదేశం పార్టీ జయహో బీసి అంటుంటే.. ప్రధాన ప్రతిపక్షం వైసిపి జాగో బీసి అంటూ పిలుపునిస్తోంది. గోదావరి తీరంలో ఉభయ గోదావరి జిల్లాల చారిత్రక, ఆధ్యాత్మిక నగరంగా పర్యాటక కేంద్రంగా వెలసిల్లుతున్న రాజమహేంద్రవరంలో ఈ నెల 27వ తేదీన జయహో బీసి అంటూ తెలుగుదేశం పార్టీ భారీ సభను నిర్వహిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సహా ప్రభుత్వంలోని మంత్రులు, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున ఈ సభలో పాల్గొనేందుకు తరలి వస్తున్నారు. మరో వైపు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి బీసి సామాజిక వర్గ నాయకులు ప్రతినిధులు హాజరౌతున్నారు. 2019 ఎన్నికలకు ముందు.. భారీ ఎత్తున నిర్వహిస్తున్న ఈ సభ ద్వారా బీసిల ఓట్లకు కొల్ల గొట్టేందుకు అప్పుడే రంగం సిద్ధమైపోయింది. బీసి సంఘాల నాయకులు, ప్రజలు ఈ సభకు లక్షల్లో వస్తారని అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ భారీ సదస్సు ద్వారానే బీసిలపై వరాల జల్లు కురిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్సాహంగా సిద్ధమౌతున్నారు. అయిదేళ్ళ కాలంలో బీసి సంక్షేమానికి అభ్యున్నతికి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కార్యక్రమాలతో పాటు కృషిని ఏకరువు పెట్టనున్నారు. చంద్రబాబు మొదలుగుని ఈ సభలో పాల్గొని ప్రజా ప్రతినిధులు, నాయకులు బీసి భజన కాస్త గట్టిగానే చేసేందుకు సర్వ శక్తులూ కూడగడుతున్నారు.

- మిగతా 2లో..

రెండు నెలల్లో రూ.10వేలు వేస్తాం

కోస్తాఎన్‌కౌంటర్, గుంటూరు : సమాజంలో మహిళలకు గౌరవం పెరగాలనే డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయగల సత్తా డ్వాక్రా మహిళలకే ఉందని ఆయన చెప్పారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నేలపాడులో నిర్వహించిన 'పసుపు-కుంకుమ' సభలో సీఎం మాట్లాడారు. నాలుగున్నరేళ్లలో పసుపు- కుంకుమ కింద రూ.21,116 కోట్లు అందజేశామని చెప్పారు. ఎవరి దయాదాక్షి



ణ్యాలపై ఆడబిడ్డలు ఆధారపడకూడదని సీఎం అన్నారు. రాబోయే రెండు నెలల్లో ఒక్కో డ్వాక్రా మహిళ బ్యాంకు ఖాతాలో రూ.10వేలు చొప్పున జమ చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. మూడు విడతలుగా చెక్కుల రూపంలో వాటిని అందజేస్తామన్నారు. దీనికోసం మొత్తం రూ.9,400 కోట్లు ఇస్తున్నామని.. వడ్డీమాఫీ కోసం రూ. 11,118 కోట్లు చెల్లించామని చెప్పారు. సీఎం ప్రకటనతో సభలోని మహిళల్లో పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

డ్వాక్రా సంఘాలు నా మానస పుత్రిక

ప్రపంచంలో ఎక్కడైనా మహిళలకు రూ.20వేలు సాయం చేశారా అని చంద్రబాబు

- మిగతా 2లో..



కులాల మధ్య చిచ్చుపెట్టిన అభినవ నారదుడు చంద్రబాబు

- జయహో బిసి సదస్సు పేరుతో మరో వంచన
- 2014లో బిసిలకు ఇచ్చిన హామీలకే దిక్కులేదు
- రాజమండ్రి వైఎస్ఆర్‌సిపి కోఆర్డినేటర్ రౌతు
- చంద్రబాబు ఓటు బ్యాంక్ రాజకీయాలు
- జాగో బిసి నినాదంతో బిసిలను మేలుకొలుపుతాం
- రాజమండ్రి పార్లమెంటు కోఆర్డినేటర్ మార్గాని భరత్

కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం ప్రతినిధి : ఐదేళ్ళపాటు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు బిసిలను అన్ని విధాలుగా వంచించారని రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గ కోఆర్డినేటర్ మార్గాని భరత్, నగర కోఆర్డినేటర్ రౌతు

- మిగతా 2లో..

విభజన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కోసం ఉమ్మడి కార్యాచరణ...

- 29న విజయవాడలో ప్రధాన రాజకీయ పార్టీలతో సమావేశం
- జనసేన బలమైన పునాది కలిగిన పార్టీ
- సర్వేలు కాలానుగుణంగా మారుతుంటాయి
- మాజీ ఎంపి ఉండవల్లి



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం ప్రతినిధి : రాజ్యాంగ విరుద్ధంగా, చట్టవిరుద్ధంగా జరిగిన విభజనతో తీవ్రంగా అన్యాయానికి గురైన ఆంధ్రప్రదేశ్‌కు భవిష్యత్‌లోనైనా తగిన న్యాయం జరగాలన్న ఉద్దేశ్యంతో ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక తయారుచేసేందుకు అన్ని రాజకీయపార్టీలతో సమావేశాన్ని నిర్వహిస్తున్నామని మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం రాజమండ్రి వైజంక్షన్ ఆనంరోటరీ హాలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉండవల్లి మాట్లాడుతూ ఈనెల 29న విజయవాడ ఐలాపురం హొటల్‌లో ప్రధాన రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2014 జనవరి 30న విభజనను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో వాయిస్ నోట్‌తో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపించడం జరిగిందన్నారు. అయితే ఆనోట్‌ను కేంద్రం వెనక్కి పంపించిందని తెలంగాణా ఆంధ్రప్రదేవ్ రాష్ట్రాలకు చెందిన నాయకులు 9వేల 72 సవరణలు ప్రతిపాదించారన్నారు. అయినప్పటికీ రాష్ట్ర విభజన బిల్లును పార్లమెంటు తలుపులు మూసి అత్యంత దారుణంగా మోజువాణీ ఓటుతో ఆమోదించారన్నారు. ఈనెల 30 వ తేదీతో ఐదేళ్ళు పూర్తి కావస్తుండటం చివరి అసెంబ్లీ సమావేసాలు ప్రారంభం కాబోతున్న తరుణంలో రాబోయే ఐదేళ్ళలోనైనా ఆంధ్రప్రదేశ్‌కు తగిన న్యాయం జరగాన్న ఆశాభావంతో ప్రధాన రాజకీయపార్టీలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ప్రత్యేక సమావేసాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ సమావేసానికి సంబంధించి టిడిపి, వైసిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎంలకు లేఖలు రాసానన్నారు. దీనిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి స్పందన కూడా వచ్చిందన్నారు. నాలున్నరేళ్ళు బిజెపితో కలసి పొత్తు కొనసాగించిన టిడిపి ఈ సమావేసానికి వస్తున్నందున తాము వారి

- మిగతా 2లో..



విశ్వవిద్యాలయంలో.. దొంగలు ఎవరో..?

అంతర్గత కలహాలే... స్టేషన్లో ఫిర్యాదుకు కారణమా...

కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం : దొంగలు పడ్డ ఆర్నెలలకు దొంగ దొంగ అని అరిచినట్లుగా తమ విశ్వ విద్యాలయాన్ని మోసం చేసిన వారితో ముగ్గురు ప్రొఫెసర్ల, మాజీ వైస్ ఛాన్స్ లర్ కుమ్మక్కయ్యారని ఆరోపిస్తూ వర్సిటీ అధికారులు సర్పవరం పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయడంపై సర్వత్రా చర్చనీయాంశంగా మారింది .విశ్వవిద్యాలయా అంతర్గత కల్లోలాలు, కుమ్ములాటలు బయటపడుతున్నాయని ఈ సంఘటనతో తేటతెల్లమవుతోందా లేక కంపెనీ వేసిన కేసు కు బదులుగా ప్రొఫెసర్ల పై కేసు పెట్టారా అని బయటికి తెలియకపోయినా విశ్వవిద్యాలయంలో ఏదో అంతర్గతపోరు జరుగుతున్నాయనేది మేధావులు అంచనా వేస్తున్నవిషయం.. వివరాల్లోకి వెళితే 2013లో అప్పటి విశ్వవిద్యాలయ ఉప కులపతి తులసీ రాందాస్ హయాంలో విద్యార్థులకు బోధన మరియు పరీక్షా విధానంలో అధునాతన టెక్నాలజీ సేవలందించాలని ఉద్దేశంతో "ఇ-కంటెంట్ డవలప్‌మెంట్, ఎగ్జామినేషన్ ఆన్‌లైన్ ఎవాల్యుషన్, ఇ-లాస్" వంటి సాంకేతిక కంపెనీ తో హైదరాబాద్‌కు చెందిన "గ్లోబెరీనా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ"కి సింగిల్ టెండర్ విధానంలో అప్పగించడం జరిగింది. ఈ పనుల నిమిత్తం సమీకరణ బయానాగా (మొబలైజేషన్ అడ్వాన్స్) విశ్వవిద్యాలయం రూ.26,63,88,500/-లను గ్లోబెరీనా కంపెనీకి చెల్లించడం జరిగింది. 2013 మార్చి 6న కార్య రంగంలోకి వచ్చిన గ్లోబెరీనా సుమారు రెండు సంవత్సరాల పాటు ఇ-కంటెంట్ అభివృద్ధిలో ఎటువంటి పురోగతి చూపించకపోవడంతో, విశ్వవిద్యాలయానికి చెందిన కొంతమంది డైరెక్టర్‌లు, విభాగాధిపతులు విశ్వవిద్యాలయ ఉప కులపతితో పాటుగా పలు దర్యాప్తు సంస్థలకు గ్లోబెరీనా సంస్థ మోసానికి పాల్పడుతుందంటూ దానిపై ఫిర్యాదులు చేయడం జరిగింది. దేశ వ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశమవడంతో, ఎట్టకేలకు విశ్వవిద్యాలయం

- మిగతా 2లో..

పాఠశాలకు పూర్వ విద్యార్థులు కంప్యూటరు బహూకరణ



కోస్తా ఎన్ కౌంటర్, ఆకివీడు : తాము చదివిన పాఠశాల లోని విద్యార్థులు ఉన్నత విద్య నభ్య శించాలని, గుమ్ములూరు సీ బీ సీ ఎన్ సీ పాఠశాల పూర్వ విద్యార్థులు కంప్యూటరు బహూకరించారు. శుక్రవారం ఆకివీడు మండలం విద్యా శాఖ అధికారి ఏ రవీంద్ర, పాఠశాల ప్రధోపాధ్యాయులు, ఎం రూజ్ వెల్ట్ ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ రవీంద్ర మాట్లాడుతూ తాము చదివిన పాఠశాల ను మర్చి పోకుండా, ప్రస్తుత విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్ ఇచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారు అని అన్నారు. ప్రధానోధ్యాయులు రూజ్ వెల్ట్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులకు కంప్యూటర్ విద్య ఎంతో అవసరం అని, కంప్యూటర్ బహూకరించిన పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యా క్రమంలో ఎస్ ఎం సీ చైర్మన్ పీ విజయ, సీ హెచ్ రాంబాబు, టీ అమోసు, పీ టీ ఏ, ఎం డీ ఎం, సభ్యులు, ఉపాద్యాయని ప్రమీల రాణి, పాల్గొన్నారు.

భారతీయజనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శిగా గోనెమడతల కనకరాజు నియామకం




కోస్తా ఎన్ కౌంటర్ రావులపాలెం : రావులపాలెం నికి చెందిన గోనె మడ తల కనకరాజు ను బీజేపీ జిల్లా కార్యదర్శిగా బీజేపి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు ఎనిమి రెడ్డి మాలకొండయ్య నియమించా రని కార్యకర్తలు తో జరిగిన సమావేశంలో కనకరాజుకు నియామకపత్రాన్ని జిల్లా అధ్యక్షులు వై. మాలకొండయ్య జిల్లా ప్రధానకార్యదర్శి రంబాల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఆయనకు అందజేశారు బీజేపీ రావులపాలెం మండలం ఇంఛార్జి గంగ్రోతు వీరగోవిందరరావు తెలిపారు జిల్లా కార్యదర్శి గా నియమితులైన కనకరాజు మాట్లాడుతూ తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈ పదవి రావడానికి కారణమైన జాతీయ కార్యవర్గసభ్యులు రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు ఎనిమిరెడ్డి మాలకొండయ్య రాష్ట్ర కార్యవర్గసభ్యులు పాలూరి సత్యానందం తనకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు జిల్లా కార్యదర్శిగా నియమితులైన గోనెమడతల కనకరాజు ని ఈసందర్భంగా మండల ఇంఛార్జి గంగ్రోతు వీరగోవిందరావు. మండల కార్యదర్శి గంధం వీరభద్రరావు. మహిళామోర్చా మండల అధ్యక్షురాలు తలారి లలిత జిల్లా కార్యవర్గసభ్యుడు కరకటల వెంకటరత్నం(నాని) మహిళామోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు నందం శ్రీలక్ష్మి. మహిళామోర్చా జిల్లా కార్యదర్శి ద్వారంపూడి సీతారత్నం దుర్గావిజయలక్ష్మి. యువమోర్చా మండల అధ్యక్షుడు అంగిన దుర్గాప్రసాద్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మేడిశెట్టి వెంకట్రావు పి.సత్యవతి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి పాలూరి జయప్రకాష్ నారాయణ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గోలకోటి వెంకటేశ్వరరావు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి దొడ్డిపట్ల శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గసభ్యులు కుడిపూడి దావీదు కొత్తపేట మండల అధ్యక్షుడు పాలాటి మాధవస్వామి మేడపాటి అమ్మిరెడ్డి. నందం వెంకటేశ్వరరావు తలారి సాయిమురళీకృష్ణ సంపతి కనకేశ్వరరావు కార్యకర్తలు నాయకులు తదితరులు ఎన్నో ఏళ్ళుగా పార్టీకి సేవలందించిన కనకరాజు ను మరింతగా పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఈసందర్భంగా అభినందించారు.

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జ్యోతుల




కోస్తాఎన్‌కౌంటర్, గండేపల్లి : గండేపల్లి మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం నాడు జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన తో పాటు నీలాద్రి రావు పేట,గ్రామంలో అంగన్ వాడి భవనం మరియు సిసి రోడ్లు ప్రారంభించారు అనంతరం నీలాద్రి రావుపేట లో 30 లక్షల వ్యయంతో బ్రిడ్జ్ కు శంకుస్థాపన చేశారు. తాళ్లూరు గ్రామంలో అంగన్ వాడి భవనం మరియు సిసి రోడ్లు ప్రారంభించారు. ఉప్పలపాడు గ్రామంలో బిటి రోడ్లు సిసి రోడ్లు ప్రారంభించారు అనంతరం మల్లేపల్లి గ్రామంలో సిసి రోడ్లు శంకుస్థాపనచేసి, సిసి రోడ్లు ప్రారంభించారు అనంతరం మురారి గ్రామంలో బిటి రోడ్లు సిసి రోడ్లు ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రలోని ప్రతిపక్ష పార్టీ కలిసి రాష్ట్ర అభివృద్ధి చెందకుండా కుట్రలు చేస్తున్నారని వారు ఎన్ని కుట్రలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నరాని,రాష్ట్రంలో మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వమే ఏర్పడుతుందని, ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ తో పాటు రాష్ట్ర పౌరసరఫరాల డైరెక్టర్ కందుల కొండయ్య దొర, జగ్గంపేట మార్కెట్ యాడ్ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు,గండేపల్లి మండల జడ్పీటీసీ యర్రంశెట్టి వెంకటలక్ష్మీ,కందులచిట్టిబాబు,ఎంపీడీఓ కె.రమేష్,ఎమ్మార్వో గీతాంజలి, భారీ ఎత్తున టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు హాజరయ్యారు.

జాతీయ ఓటర్ల దినోత్సవ మానవహారం



కోస్తా ఎన్ కౌంటర్, జీలుగుమిల్లి : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు శాఖల అధికారులు స్థానిక జగదాంబ సెంటర్ వద్ద శుక్రవారం మానవహారం నిర్వహించారు. ప్రాజాస్వామ్య ఎన్నికల భాగస్వామ్యం పెంపొందించే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా మండలంలోని అధికారులు గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా ఏర్పడి స్థానిక జగదంబ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. ఏ.ఎస్.ఓ వీరేంద్రనాథ్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అధికారులు గ్రామపుర వీధులు తిరుగుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ప్రజలకు అవగాహన చేశారు. అలాగే మండలంలోని పలువురు సీనియర్ పౌరులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.రాజశేఖర్ రావు, పలు శాఖల అధికారులు, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

జగన్ రావాలి.. నిజమైన సంక్షేమం అమలు జరగాలి



కోస్తాఎన్‌కౌంటర్, రాయవరం : రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ ముఖ్యమంత్రి అయిన నాడు రాష్ట్రంలో నిజమైన సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని వైఎస్సార్ సీపీ అనపర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సతీమణి పార్టీ నాయకురాలు ఆదిలక్ష్మి అన్నారు. అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామంలో గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా వైయస్సార్ పార్టీ నవరత్న పథకాలతో ముద్రించిన కరపత్రము ను ఇంటింటికి పంపిణీ చేసి జగన్ ను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మార్గాని భరత్ ను రాజమండ్రి పార్లమెంటు సభ్యుడిగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని అనపర్తి శాసనసభ్యునిగా గెలిపించాలని వీరికి ఒక్క అవకాశం కల్పించాలని ప్రజలను అభ్యర్థించారు గ్రామం లో పర్యటించిన శ్రీమతి ఆదిలక్ష్మి కి అడుగడుగునా మహిళలు మంగళహారతులుతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మహేంద్రవాడ వైయస్సార్సీపి రామ కమిటీ అధ్యక్షుడు కొవ్వూరి ధర్మారెడ్డి పార్టీ ముఖ్య నాయకులు మల్లిడి గంగరాజు జట్లారెడ్డి గారి అబ్బు పడాల ధర్మారెడ్డి పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి సబ్బెళ్ళ వెంకటరెడ్డి గంధం సుజాత సబ్బెళ్ళ సత్తిరెడ్డిమల్లిడి శ్రీనివాసరెడ్డి గుండుపల్లి ఆదినారాయణ ముప్పిడి అబ్రహం ఎం పి టి సి తేలు శైలజ తదితరులు పాల్గొన్నారు.

జయహో బీసీ భజన

మరోవైపు వైఎస్ కాంగ్రెస్ పార్టీ టిడిపి వ్యూహాలను తిప్పిగొట్టేందుకు ప్రతి వ్యూహాలను రచించింది. టిడిపి జయహో బీసి అంటుంటే .. చంద్రబాబును నమ్మొద్దంటూ వైసిపి జాగో బీసి అంటూ పిలుపునిస్తోంది. అయిదేళ్ళ కాలంలో బీసిల సంక్షేమానికి చంద్రబాబు ప్రభుత్వం చేసిందేమే లేదని ధ్వజమెత్తుతోంది. బీసిల ఓట్ల కోసం మరోసారి చంద్రబాబు నయవంచక ఘట్టానికి తెరలేపుతున్నారంటూ వైసిపి మండిపడుతోంది. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో బీసిలకు అమలు చేసిన పథకాలు, కేటాయించిన నిధులను గణాంకాలతో ప్రజలకు వివరించే ప్రయత్నాలు చేస్తోంది. ఏడాదికి 10వేల కోట్ల రూపాయల చొప్పున 45వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉండగా కేవలం 15వేల కోట్లు మాత్రమే చంద్రబాబు ప్రభుత్వం మంజూరు చేసిందంటూ విమర్శిస్తోంది.

కొత్త తల నొప్పులు : రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు బీసిల ఓటు బ్యాంక్‌పై కన్నేసాయి. స్వర్గీయ ఎన్‌టి రామారావు తెలుగుదేశం పార్టీని 1983లో స్థాపించి బీసిలకు పెద్దపీట వేసారు. ఆ తరువాత కాలంలో తెలుగుదేశం పార్టీ చంద్రబాబు చేతుల్లోకి వచ్చింది. పదేళ్ళ పాటు అధికారానికి దూరంగా ఉన్న తెలుగుదేశం 2014లో అధికారాన్ని కైవసం చేసుకుంది. అప్పటి నుంచి రాష్ట్రంలో కాపుల రిజర్వేషన్లు, ఇతర అంశాలపై చంద్రబాబు సర్కార్ ఎక్కువగా దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు రాష్ట్ర ప్రజల్లో చర్చ జరుగుతోంది. కాపులకు బీసి రిజర్వేషన్ల అంశం కాపులు, బీసిల మధ్య చిచ్చురేపిందనే చెప్పాలి. కాపులకు ప్రత్యేక కార్పోరేషన్, భారీగా వేల కోట్ల నిధులు కేటాయించడంతో బీసిలు రగిలి పోతూ వచ్చారు. కాని ఎక్కడా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు పెద్దగా నిర్వహించకుండా సంయమనం పాటించారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న బీసిల ఓట్లు ఎంతో కీలకం అటువంటి బీసి సామాజిక వర్గాన్ని ప్రధాన రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో తమ వైపు తిప్పుకునేందుకు అన్ని ప్రయత్నాలు సాగిస్తున్నాయి.

రెండు నెలల్లో రూ.10వేలు వేస్తాం

ప్రశ్నించారు. డ్వాక్రా సంఘాలు తన మానస పుత్రిక అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అందుకే ఎప్పటికీ తన మనసులో డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రత్యేకస్థానం ఉంటుందని.. వారికి స్మార్ట్‌ఫోన్ కూడా అందజేస్తామని సీఎం ప్రకటించారు. కోటి 40 లక్షల మందికి అందిస్తామని స్పష్టం చేశారు. స్మార్ట్‌ఫోన్‌తో అన్ని పనులను ఇంట్లో నుంచే చక్కబెట్టుకోవచ్చన్నారు. మహిళా సాధికారత దిశగా కృషి చేస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణలోనూ మహిళలకు ఒక్కపైసా కూడా ఇవ్వలేదన్నారు. డ్వాక్రా సంఘాలకు బీమా మిత్ర, కళ్యాణమిత్ర, డిజిటల్ మిత్ర వంటి బాధ్యతలు అప్పగించామని.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంఘాలు అద్భుతంగా నిర్వహిస్తున్నాయని సీఎం కితాబిచ్చారు.

మహిళలకు హెల్త్ కార్డులు

ప్రతి మహిళా ఓ పారిశ్రామికవేత్తగా తయారు కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రకృతి సేద్యం పెరగాలని, ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. ప్రపంచానికి ప్రకృతి సేద్యం అనే బహుమానాన్ని మన రాష్ట్రమే ఇవ్వాలని చెప్పారు. 94 లక్షల మందికి రూ.10 వేలు ఇవ్వడం ద్వారా కుటుంబ ఆదాయం పెంచడమే తమ లక్ష్యమన్నారు. మహిళల ఆరోగ్యంపై త్వరలో హెల్త్ కార్డులు కూడా రూపొందిస్తామని వెల్లడించారు. డ్వాక్రా మహిళలు అండగా ఉంటే తననెవరూ ఏమీ చేయలేరని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు.

విశ్వవిద్యాలయంలో.. దొంగలు ఎవరో..?

గ్లోబెరీనాతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని 2015లో విశ్వవిద్యాలయం రద్దు చేసుకోవడం జరిగింది. దీంతో ఇరుపక్షాల వారు కోర్టులో కేసులు వేసుకున్నారు . ఐదు సంవత్సరాల నుండి కోర్టులో జరిగిన వాదోపవాదాల కారణంచేతనో కంపెనీకి సొమ్ములు చెల్లించలేదని తెలియడం తోనే ప్రస్తుత వైస్ చాన్సలర్ సర్పవరం పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టారని విద్యాలయం ప్రొఫెసర్లు చెవులు కొరుక్కుంటున్నారు. దీనిపై కంపెనీ నుండి విద్యాలయానికి రావలసిన టెక్నాలజీ పనులు జరగకుండానే మాజీ వైస్చాన్సలర్ కంపెనీకి సొమ్ములు చెల్లించడం పై కేసు పెట్టడం వెనుక అంతర్యం గా ఉంది .చెల్లించిన రూ.26 . 63 థర్డ్ మెన్‌లలో చేతులు మారాయంటూ పలు ఆరోపణలు వినిపించాయి. మొబలైజేషన్ అడ్వాన్స్ గా చెల్లించిన డబ్బును వెనక్కి రప్పించే చర్యలను అప్పటి పాలక మండలి చేపట్టకపోవడంతో పలు అనుమానాలకు బలాన్నిచ్చింది. ఇంతే ఎట్టకేలకు మూడున్నర సంవత్సరాల తరువాత ప్రస్తుత రిజిస్ట్రార్ వి.వి.సుబ్బారావు తమ విశ్వవిద్యాలయాన్ని "గ్లోబెరీనా" సంస్థ మోసం చేసి డబ్బు కాజేసిందంటూ నేరారోపణ చేస్తూ ఈ నెల 18న సర్పవరం పోలీసులకు ఫిర్యాదు చేసారు.దీనిపై సర్పవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిజనిర్ధారణ కోసం "గ్లోబెరీనా" సంస్థ తో ఒప్పందం, తదితర అంశాలతో సంబంధం ఉన్న విశ్రాంత ఉప కులపతులు "తులసీ రాందాస్, వి.ఎస్.ఎస్. కుమార్"లతో పాటు ప్రొఫెసర్లు "జి.వి.ఆర్. ప్రసాదరాజు, సి.హెచ్. సాయి బాబా,వి.రామచంద్రరాజు, జె.వి.ఆర్. మూర్తి, ఇ.వి. ప్రసాద్" లకు వ్యక్తిగత వాంగ్మూలాల నమోదుకు సర్పవరం పోలీస్టేషన్కు రావాలంటూ పోలీసులు వర్తమానాలు పంపారు.గురువారం విశ్వవిద్యాలయానికి సర్పవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వచ్చి పలు అంశాలను ఉపకులపతి, రిజిస్ట్రార్లను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. ఇదే ఇప్పుడు వర్శిటీయాంతటా మారింది. కోర్టులో అటు కాంట్రాక్టు పొందినవారు ఇటు జెఎన్టియు వారు కేసులతో కోర్టు బోనులో పెట్టే యుద్దం చేసుకుంటే ఇప్పుడు అమాంతం వర్శిటీకి చెందిన వారిపై పోలీస్టేషన్ లో కేసులు పెట్టడం.. అవి జరిగిన ఇంతకాలానికి ఈవిధంగా చర్యలు చేపట్టడంపై పలు అనుమానాలకు తావిస్తున్నాయి. గత కొంతకాలంగా వర్శిటీలో అంతర్గత కుమ్ములాటలతో నడుస్తున్నాయన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని వర్శిటీకి చెందిన మేధావులు కూడా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదునుగా గతంలో జరిగిన సంఘటనలను బయటకు తీసి ఇలాంటి వ్యవహారాలు నుపుతున్నారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అలాగే అవినీతి మీద ఇప్పటి వరకూ చర్యలు లేవు కాబట్టి దీని ద్వారా ఎవ్వరు అవినీతికి పాల్పడినా వదిలేది లేదూ అంటూ సంకేతాలిస్తున్నారా అన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నవారు లేకపోలేదు. మరి చూడాలి ఏజరుగుతుందో... దీనిపై రానున్న రోజుల్లో దొంగలు ఎవరో తెలియాల్సి ఉందని విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ కొంతమంది చెవులు కొరుక్కుంటున్నారు .

విభజన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కోసం ఉమ్మడి కార్యాచరణ...

పంచుకోలేమని వైసిపి మాజీ ఎంపి వైవి సుబ్బారెడ్డి సమాచారం అందిచారన్నారు. జనసేన నుంచి పవన్‌కళ్యాణ్ హాజరవుతారని ఆపార్టీ నాయకులు మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారన్నారు. మిగిలిన పార్టీల నుంచి సమాచారం రావలసి ఉందన్నారు. ఈ సమావేశానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ పాల్గొంటున్నారని తెలిపారు. తాను అనుసంధాన కర్తగా వ్యవహరిస్తానన్నారు. గత ఐదేళ్ళుగా ఆంధ్రప్రదేశ్‌కు తగిన న్యాయం జరగాలన్న ఉద్దేశ్యంతో ఢిల్లీ వెళుతూ అన్ని రాజకీయ పార్టీల ఎంపిలను కలుస్తున్నానని తెలిపారు. ఇక ముందైనా ప్రధాన పార్టీలన్నీ ఒక నిర్ణయానికి వస్తే భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరిగే అవకాశాలు ఉంటాయని అభిప్రాయ పడ్డారు. జనసేన బలమైన పునాదులు కలిగిన పార్టీ అని ఒక ప్రశ్నకు బదులిచ్చారు. అయితే రాష్ట్రంలో ప్రధాన పార్టీలు జనసేనకు సంబంధించి జాతీయ సంస్థలు ఇస్తున్న సర్వేలు మారుతుంటాయని ఎన్నికలు వచ్చేనాటికి ప్రజల నాడి ఏవిధంగా ఉంటుందో అప్పటి పరిస్థితులను బట్టి తేలుతుందన్నారు. ఈ సమావేశంలో అల్లు బాబి, బండారు మధుసూధనరావు, పసుపులేటి కృష్ణ, చవ్వాకుల వీరరాఘవులు పాల్గొన్నారు.

కులాల మధ్య చిచ్చుపెట్టిన అభినవ నారదుడు చంద్రబాబు

సూర్యప్రకాశరావు పేర్కొన్నారు. శుక్రవారం రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రౌతు మాట్లాడుతూ ఈనెల 27న రాజమండ్రిలో నిర్వహిస్తున్న జయహో బిసి సదస్సు ద్వారా మరోసారి బిసిలను మోసంచేందుకు చంద్రబాబు సిద్ధపడుతున్నారని విమర్శించారు. 2014 ఎన్నికల సమయంలో బిసిలకు ఇచ్చిన 110 హామీలను నెరవేర్చలేదన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టిన ఘన చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఎస్‌సి రిజర్వేషన్లంటూ అన్నదమ్ములుగా ఉన్న మాల మాదిగ మధ్య కుపంటిరాజేసారన్నారు. కాపులకు బిసి రిజర్వేషన్లంటూ కాపులు, బిసిల మధ్య విద్వేషాలను పెంచారన్నారు. కేంద్రంలో ప్రధానిమోడీ అగ్రవర్ణ పేదలకు 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇక్కడ చంద్రబాబు మాత్రం మరోసారి తన నిర్ణయాలతో కాపులు, అగ్రవర్ణాలమధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు సాగిస్తున్నారన్నారు. చంద్రబాబును అభినవ నారదుడిగా వర్ణించారు. ఆనాటి నారదుడు లోక కళ్యాణం కోసం చేస్తే ఈనాటి చంద్రబాబు శోక కళ్యాణం కోసం అన్ని వర్గాల మధ్య చిచ్చురేపుతున్నారన్నారు. బిసిల కోసం చంద్రబాబు ప్రభుత్వం అములుచేస్తున్న ఆదరణ పథకం పూర్తి అవినీతి మయంగా మారిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి బిసిలకోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి వేలకోట్ల నిధులు కేటాయించారన్నారు. జయహో బిసి సదస్సులో ఏమేమి మాట్లాడాలి, ఏమి కోరాలి అన్న విషయాలను బిసి నాయకుల ద్వారా చెప్పించుకునేందుకు వారినందరినీ అమరావతి పిలిపించుకోవడం చంద్రబాబుకే చెల్లిందని ఎద్దేవాచేసారు. ఆసభలో బిసిలు కార్పొరేషన్ కావాలా అని అడిగితే వాటితో పాటు ఎన్నో హామీలు ఇచ్చే విధంగా చంద్రబాబు మరోసారి నయవంచనకు సిద్ధమవుతున్నారన్నారు రౌతు సూర్యప్రకాశరావు. మార్గాని భరత్ మాట్లాడుతూ బిసిలను మోసంచేసే ఓటు బ్యాంకు రాజకీయాలు చంద్రబాబుకే చెల్లాయన్నారు. బిసిలు మరోసారి మోసపోకుండా వారిని మేలు కొలుపేందుకు జాగో బిసి కార్యక్రమాన్ని రాజమండ్రి నుంచే ప్రారంభిస్తున్నామన్నారు. జగన్ బిక్షతో వచ్చిన ఎంఎల్‌సి పదవిని ఆదిరెడ్డి అప్పారావు టిడిపికి తాకట్టుపెట్టారని పేర్కొన్నారు. బిసిల పట్ల చిత్తశుద్ధి ఒక్క వైఎస్ జగన్మోహన్‌రెడికే ఉందన్నారు. ఈ జయహో బిసి సభలో కాపుల రిజర్వేషన్లకు సంబంధించి స్పష్టత ఇవ్వాలని భరత్ డిమాండ్ చేసారు. సమావేశంలో ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి కార్పొరేటర్లు పిల్లి నిర్మల, మజ్జి నూకరత్నం, కూరుమెల్లి అనురాధ, పార్టీ నగర అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్, నాయకులు పిల్లి సిరిబాల, నక్కా శ్రీనగేష్, భీమవరపు వెంకటేశ్వరరావు, కానుబోయిన సాగర్, పెంకె సురేష్ పాల్గొన్నారు.

పెదకాపవరంలో ఓటు హక్కుపై అవగాహన



కోస్తా ఎన్ కౌంటర్, ఆకివీడు : యువత భవిష్యత్ వారు వేసే ఓటు ద్వారా వారి చేతుల్లో వుందని, అంతటి ప్రాముఖ్యం ఉన్న ఓటును వేసే ముందు విజ్ఞ తతో ఆలోచించి, మంచి, నాయకుడ్ని ఎన్నుకోవాలని ఆకివీడు మండలం పెదకాపవరం సీ బీ సీ ఎన్ సీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం రత్నకుమార్(రవి), అన్నారు. జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆ గ్రామంలో నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువత తో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఓటరు గుర్తింపు కార్డులు, అందించారు. కార్యా క్రమంలో సాల్మన్ రాజు, టీ సుందర కుమారి, ఓటర్లు పాల్గొన్నారు.

విజ్ఞతతో ఓటు ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకోండి

సిద్దాపురం మాజీ సర్పంచ్ తోట శివాజీ



కోస్తా ఎన్ కౌంటర్, ఆకివీడు : ఓటు విలువ తెలుసుకుని, విజ్ఞతతో ఓటు వేసి మంచి పాలన అందించే నాయకుడ్ని ఎన్నుకోవాలని ఆకివీడు మండలం సిద్దాపురం మాజీ సర్పంచ్ తోట శివాజీ అన్నారు. జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సిద్దాపురం గ్రామంలో, గ్రామ పంచాయితీ ఆఫీసు వద్ద డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజలు మానవహారంగా ఏర్పడి, ఓటు వినియోగం పై ప్రతిజ్ఞ చేశారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా సిద్దాపురం గ్రామంలో నీ సీనియర్ ఓటర్లు గంగుల కృష్ణ మూర్తి (75),తోట వీరాస్వామి(76) భగ్గన్న రాజు,(85), మద్దా అబ్రహం,(78), మరో మహిళా ఓటరును సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తోట శివాజీ మాట్లాడుతూ ఓటర్ల చేతిలో 'వజ్రాయుధం'ఓటు అని భావి తరాల భవిష్యత్ నిర్దేశించే దని , రాజకీయ నాయకులను తయారు చేసే 'ఓటును'-నోటుకు' అమ్ముకొా వద్దన్నారు. విజ్ఞతతో ఓటు వేసి మంచి పాలన అందించే నాయకుడ్ని ఎన్నుకుంటే , గ్రామం, రాష్ట్రం, దేశం, బాగుపడుతుంది అన్నారు. సిద్దాపురం గ్రామంలో నూతనంగా వచ్చిన 75, ఓట్లను, యువతకు అందజేశారు. కార్యా క్రమంలో కొల్లేరు నాయకులు భూపతి రాజు తిమ్మరాజు, ఎంపీటీసీ గురువెల్లి వెంకట లక్ష్మీ, వీ ఆర్ వో సవరం రామకృష్ణ, వీ ఆర్ ఎ కృష్ణా, ఓటర్లు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



కోస్తా ఎన్ కౌంటర్, రావులపాలెం పారా సంస్థ జెండర్ డెస్క్ ఐసీడీస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్ వి ఎస్ బాలికల ఉన్నత పాఠశాల లో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథులుగా ఎ ఎస్ఐ సూర్యప్రకాష్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు సమాజంలోఎదుర్కొంటున్న పలు సమస్యలు వాటి పరిష్కారాలను విద్యార్థులకు వివరించారు బాలికలు వేధింపులకు గురి అవుతూ ఉంటే వెంటనే 100 కు ఫోన్ చేసి తమ సమస్యలు తెలియజేయాలన్నారు ఐసీడీఎస్ సిపిడిఒ అనంతలక్ష్మి మాట్లాడుతూ బాలలకు జీవించే హక్కు రక్షణ పొందే హక్కు అభివృద్ధి చెందే హక్కు పాల్గొనే హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. పారా సంస్థ జెండర్ డెస్క్ జిల్లా కోఆర్డినేటర్ పోతుమూడి శేషారత్నం మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలకు రక్షణ కరువైందని బాలికల పట్ల అందరూ బాధ్యత వహించాలని కుటుంబంలో బాలికల పట్ల వివక్షత తగదని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఈవీఎస్ పాండు రామ సీత మండల కోఆర్డినేటర్ సంధ్య, ప్రభాకర్ ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ లు క్రాంతి మాణిక్యం బాలికలు ఉపాధ్యాయునిఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దామిరెడ్డిపల్లి లో నిన్ను నమ్మం బాబు



కోస్తా ఎన్ కౌంటర్, కడియం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రజలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కపట ప్రేమకు శ్రీకారం చుడుతున్నారని వైకాపా రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త మార్గాన్ని భారత తెలిపారు గురువారం రాత్రి దామిరెడ్డిపల్లి బాబు కార్యక్రమాన్ని ఆ పార్టీ గ్రామీణ సమన్వయకర్త ఆకుల వీర్రాజు అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వైకాపాకు మొగ్గు చూపుతున్నారని తెలుగుదేశం వలలో పడి మరో వంచనకు గురి కావద్దని గ్రామస్తులను సూచించారు అనంతరం ఇంటింటికి తిరిగి నవరత్నాల పథకాలు కరపత్రాలను పంచుతూ పార్టీ సిద్ధాంతం వివరించారు కార్యక్రమంలో తడాల చక్రవర్తి ,ధర్మాసనం వీరభద్రరావు, గంగారావు, అన్నం దేవుల శంకరం, బుడ్డిగా వీర వెంకట్రావు, అరిగెల జాన్ చింతపర్తి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



కోస్తా ఎన్ కౌంటర్, గండేపల్లి : ఆదిత్య డిగ్రీ కళాశాల ఫోరెన్సిక్ సైన్స్ ఎన్.ఎస్.ఎస్. విభాగము నందు బాలికల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులతో గ్రూప్ డిస్కషన్ నిర్వహించారు. జాతీయ బాలికల దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24 న అమ్మాయిల రక్షణ, గౌరవం, మహిళా సాధికారత కోసం జాతీయ స్థాయి లో జరుపుకుంటారని, దేశంలో ఉన్న బాలికలకి మరింత మద్దతును మరియు కొత్త అవకాశాలను అందించడానికి ప్రారంభమైందాని, కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ గారు తెలిపారు. సమాజంలో అమ్మాయిలందరూ ఎదుర్కొంటున్న అసమానతలను గురించి ప్రజలలో అవగాహన పెంచడం ఎంతో అవసరమని, బాలికల పై ఉన్న అసమానత సమస్యలు అరికట్టాలని, దాని కోసం విద్యార్థులు మరియు మన సమాజం ఇటువంటి ప్రత్యేక రోజులను గుర్తించి జరుపుకోవాలని కోరారు. ఈ సంవత్సర జాతీయ బాలికల దినోత్సవం థీమ్ "ఒక ప్రకాశవంతమైన రేపు కోసం మహిళలను సాధికారమివ్వడం" అని ఎన్.ఎస్.ఎస్. ప్రొగ్రామ్మె ఆఫీసర్ టీ.ప్రవీణ్ గారు మరియు విద్యార్థులు చర్చలో తెలిపారు.

ఘనంగా బాలికల దినోత్సవం



కోస్తా ఎన్ కౌంటర్, ఏలేశ్వరం : పట్టణంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాలికల దినోత్సవం సందర్భంగా పట్టణంలో అంగన్వాడీ సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థునులతో పట్టణంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి మెయిన్ రోడ్డు మీదగా ర్యాలీ నిర్వ హించారు. ఈకార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యా శాఖాధికారి అబ్బాయి మాట్లాడుతూ నేటి బాలికలు క్రీడాల్లోనూ, విద్య లోనూ, ఉపాధిలో అన్నింటిలోనూ ముందున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ సరస్వతీ, టీచర్స్ లోవ లక్ష్మి, వాసా లక్ష్మీ, పి.రుక్మిణి, అమరావతి, ఆశీర్వాదం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది సి. సరిత, జి.భారతి, దివ్య, కమల తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు విలువను తెలుసుకోవాలి : ఇన్‌చార్జి చైర్మన్ ఆర్ఎస్

కోస్తా ఎన్ కౌంటర్, కొత్తపేట : ప్రజాస్వామ్యదేశమైన భారతదేశంలో ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకొని అందరికి తెలియచెప్పాలని శాసనమండలి ఇంచార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు.జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం నందు ఓటరు దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుబ్రహ్మణ్యం విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటు తోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని అన్నారు. జిల్లాపరిషత్ సీఈఓ సీ.హెచ్ విద్యాసాగర్ మాట్లాడుతూ సార్వత్రిక వయోజన ఓటుహక్కు పూర్తి వాస్తవ రూపం కల్పించాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య విలువలను పెంపొందించుకోవలన్నారు గ్రామానికి చెందిన ఓటును అధికసార్లు వినియోగించుకున్న వయోవృద్ధులను సుబ్రహ్మణ్యం సన్మానించారు. వ్యాసరచన, చిత్ర లేఖనం, ముగ్గుల పోటీలలో విజేతలకు ఆర్.ఎస్ బహుమతులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎం సి చైర్మన్ బందారు వెంకట సత్తిబాబు తహశీల్దార్ ఎన్ శ్రీధర్ ఎంపీడీఓ పి.వీణాదేవి సీడీపీఓ, ఎమ్.ఇఓ ఎమ్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో..

జిల్లాలో 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదై, ప్రజాస్వామ్య పరమైన గురుతర బాధ్యతగా ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా కోరారు. శుక్రవారం ఉదయం స్థానిక పిఆర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 9వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధ్యక్షులుగాను, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విశాల గున్ని ముఖ్య అతిథిగాను హాజరై జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ప్రసంగిస్తూ స్వాతంత్ర దేశంగా అవతరించిన తొలి నాళ్లనుంచే సార్వత్రిక ఓటు హక్కును కల్పించిన ఏకైక దేశం భారతదేశమేనని, ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రతను, శక్తిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ఓటరు నమోదు, ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రజలను చైతన్యవరచేందుకు ఏటా ఎన్నికల కమిషన్ వ్యవస్థీకృతమైన జనవరి 25 వ తేదీ న జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాలను జరుపుకోవడం జరుగుతోందన్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపధ్యంలో ఈ యేడు జరుపు కుంటున్న 9వ విడత జాతీయ ఓటరు దినోత్సవానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ఈ సంవత్సర వేడుకలలో నో ఓటర్ టు బి లెఫ్ట్ బిహైండ్ నినాదాన్ని చేపట్టి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేయడం జరుగుతోందన్నారు. ప్రతి వెయ్యి మంది జనాభాకు 730 మంది ఓటర్లు నమోదుతో తూర్పు గోదావరి జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని, జిల్లాలో మొత్తం 40,13,770 మంది ఓటర్లుగా నమోదైయ్యారని తెలిపారు. జిల్లాలోని కళాశాలల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిభిరాలు నిర్వహించడంతో బాటు, ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశాలు, స్వయం సహాయ బృందాల సమావేశాలు, రేషన్ షాపులు, పింఛన్ల పంపిణీ కేంద్రాలలో ఓటరు జాబితాల వివరాలను చదివి వినిపించి, జాబితాలలో లేని అర్హులైన వారందరినీ ఓటరు నమోదు పొందేట్లు చైతన్య పరచామన్నారు. 1.1.2019 నాటికి 18 ఏళ్ళు ప్రతి ఒక్కరూ తప్పని సరిగా నమోదు కావాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. పోలింగ్ రోజును ఆనందంగా గడిపే ఒక సెలవు దినంగా మాత్రమే చూడరాదనే దృక్పథాన్ని విడనాడి, ప్రతి ఓటరు ఎన్నికలలో తన ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని కోరారు. దేశ భవితను, ప్రజల జీవితాలను నిర్దేశించే ఓటును డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు లొంగి తమ హక్కును అమ్ముకోరాదన్నారు. అలాగే నేనెందుకు ఓటు వెయ్యాలి, నేనొక్కడిని వేయకపోతే ఏమి కాదులే అనే నిర్లిప్తత, అలసత్వంతో ఓటింగ్‌కు దూరంగా ఉండడం తగదన్నారు. వాడని శరీరాంగాలు ఏవిధంగా చచ్చుబడతాయో అలాగే వినియోగించని ఓటు ప్రజల నిర్ణయాత్మక శక్తిని, భవితను నిర్వీర్యం చేస్తుందని గుర్తించాలని కోరారు. నిష్పక్షికమైన, పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించే పటిష్టమైన ఎన్నికల కమిషన్, యంత్రాంగం మనకున్నాయని, వీటి కృషికి చైతన్యవంతమైన ఓటర్ల సహకారం అవసరమని తెలిపారు.

జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విశాల గున్ని ప్రసంగిస్తూ దేశ పౌరులుగా మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉందని, ఓటు హక్కును విజ్ఞతతో సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా దాన్ని ప్రగతిశీలంగా మలుచుకోవాలన్నారు. ముఖ్యంగా యువత తమ ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే వారిని ఎన్నుకునేందుకు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో రానున్న ఎన్నికలను స్వేచ్ఛా, స్వచ్ఛతాయుతమైన ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం నిబద్ధతతో సేవలు అందిస్తుందని ఆయన తెలియజేశారు.

కార్యక్రమంలో ఓటరు దినోత్సవం సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ సునీళ అరోరా ఓటర్లను నుద్దేశించిన చేసిన ప్రసంగ వీడియో సందేశాన్ని సభికులు తిలకించిన అనంతరం జిల్లా కలెక్టర్ అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలో ఎక్కవ ఎన్నికలలో ఓటుహక్కును వినియోగించుకుని స్ఫూర్తిదాయకంగా నిలిచిన సీనియర్ సిటిజన్ ఓటర్లను జిల్లా కలెక్టర్, ఎస్పి ఈ సందర్భంగా సత్కరించారు. అలాగే జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించి పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. వ్యాసరచన జూనియర్ విభాగంలో ఎం.మణికంఠ, ఎస్.మేఘన, డి.జాహ్నవి, సీనియర్ విభాగంలో పి.పావ, పి.చంద్రిక, పి.జయదీపిక వరుసగా మూడు బహుమతులు అందుకున్నారు. వక్తృత్వ పోటీలలో జూనియర్ విభాగంలో కె.గీత ప్రహర్ష, యం.శివరామకృష్ణ, జె.హవ్య నాగశ్రీ, సీనియర్ విభాగంలో సిహెచ్.శ్రీలక్ష్మి, పి.సాయిదుర్గ, ఎ.సూర్యబాలకృష్ణ బహుమతులు అందుకున్నారు. ఓటరు నమోదు, ఓటరు చైతన్య కార్యక్రమాల్లో ఉత్తమ కృషి చేసిన ఈఆర్ఓలు ఎస్.మల్లిబాబు, సీతామహాలక్ష్మిలకు ఉత్తమ సేవా పురస్కారాలు అందజేసారు. కార్యక్రమంలో ఓటు హక్కు ప్రాధాన్యతపై ఉపాధ్యాయులు అంగర కృష్ణశ్రీ రచన, పాలాక్ దర్శకత్వంలో పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన లఘునాటిక సభికులను ఆలోచింపచేసింది. ఓటర్లు దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక నమోదు శిభిరాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రారంభించి, ఎన్నికల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎమ్ సుబ్బలక్ష్మి, జెడ్పీ రెక్టర్ జె.శాంతిప్రియ, డిఈఓ ఎస్.అబ్రహం, సమాచారశాఖ డిడి యం.ఫ్రాన్సిస్, కాకినాడ కార్పొరేషన్ అదనపు కమిషనర్ సత్యవేణి, డిఎస్‌పిలు రవివర్మ, సత్యన్నారాయణ, కాకినాడ ఆర్‌డిఓ బి.రాజకుమారి, జిల్లా అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ జంక్షన్‌లో..

9వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ జంక్షన్ లో జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా, ఎస్.పి విశాల్ గున్ని ఓటరు ఓటు హక్కు వినియోగం పై నిర్వహించిన మానవహారంలో పాల్గొన్నారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవ చైతన్య వాహనానికి జెండా ఊపి ర్యాలిని ప్రారంభించారు. ఈ ర్యాలి పి.ఆర్.బాలుర హైస్కూలు వరకు సాగింది. ఈ ర్యాలీలో మా ఓటు అభివృద్ధి వైపు నీ పలుప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆ యుధం, యువకెరటం ఓటు, ప్రజాస్వామ్యానికి ధీటు అనే నినాదాలతో ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, డి.ఎస్.పి రవివర్మ, కాకినాడ ఆర్.డి.ఓ జి. రాజకుమారి, డి.ఇ.ఓ ఎస్.అబ్రహం, సమాచార శాఖ డిడి ఎం.ఫ్రాన్సిస్, వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థులు, నర్సింగ్, వైద్య విద్యార్థులు, రెవెన్యూ, పోలీస్, వివిధ శాఖలు, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరంలో..

భారత దేశ ప్రజాస్వామ్య విశిష్టతను పెంచాలనే ఉద్దేశముతో ప్రతి ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టరు డాక్టరు ఎ మల్లిఖార్జున అన్నారు. శుక్రవారం స్థానిక లెనోరా కళాశాల ప్రాంగణమునందు 8వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంచే చర్యలల్లో భాగంగా ఎన్నికల సంఘం ఆవిర్భవ దినోత్సవమైన జనవరి 25న ప్రతి ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా జరుగుతోందన్నారు. సార్వత్రిక వయోజన ఓటు హక్కుకు పూర్తి వాస్తవరూపం కల్పించాలని, తద్వారా భారతదేశ ప్రజాస్వామ్య విశిష్టతను పెంచాలన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే తమ ప్రాథమిక భాధ్యతను గుర్తించేందుకు ఒక జ్ఞాపికగా ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచ దేశాలకే మన ప్రజాస్వామ్య వ్యవస్థ ఆదర్శంగా నిలిచిందని, ప్రతి ఒక్కరు యువనవర్గంగా 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును పొందాలని, అదేవిధంగా అప్పటినుండి భాధ్యతగల పౌరులుగా హక్కులు సంక్రమిస్తాయన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణం, ప్రలోభాలకు తావులేకుండా ఆలోచించి మంచి వ్యక్తులను ఎన్నుకోవాలన్నారు. ఎన్నికల జాబితా నవరణలో భాగంగా ప్రతి పోలింగ్‌బూత్‌లో కొత్తగా నమోదైన ఓటరు ప్రతి జనవరి 25న జరిగే ఉత్సవాలలో గౌరవింపబడతారని, వృద్ధులను సత్కరించుకోవడం క్రొత్తగా నమోదైన వారికి ఫోటో ఓటరు గుర్తింపు కార్డు అందించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఎన్నికలు అనేవి ప్రజల సార్వభౌమాధికారానికి గుర్తు అని ప్రభుత్వ ఏర్పాటుకు మూలమని, ఎన్నికల సంఘం ఎన్నికల్ని నిర్భయంగా, నిష్పక్షంగా నిర్వహిస్తోందన్నారు. ఓటు వేయడం మంచి గౌరవం, ఆత్మ విశ్వాసం, ప్రగతి నిర్దేశమని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్య విలువల్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన భాధ్యత ఓటర్లందరిపై వుందన్నారు. దేశంలో పరిపాలన వ్యవస్థలు అంచెలంచెలుగా ఏర్పాటు అనేది ఓట్ల హక్కుద్వారా సంక్రమిస్తోం దన్నారు. సేవా దృక్పధం మంచి అవగాహన గల వ్యక్తులను ధనిక, బీద తారతమ్యాలకు తావులేకుండా ఓటు హక్కు ద్వారా ఎన్నుకొని ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఓటర్లుగా అందరూ చైతన్యవంతులై అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి పౌరులుగా ఎదగాలన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటరు మహాశయులేనని, కార్యదక్షతగల వ్యక్తులకు పట్టం కట్టి ప్రజాస్వామ్యానికి బలంచేకూర్చే మంచి ప్రతినిదుల్ని ఎంచుకోవాలన్నారు. క్రొత్త ఓటర్లులో ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియపట్ల నిబద్దత పెంచడానికి ఆ ఉత్సవం దోహదనడగలదన్నారు. ఇది 9వ ఓటర్ల దినోత్సవమన్నారు.తొలుత తాహసిల్దార్ కార్యాలయమునుండి లెనోరా కళాశాల వంకు పిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంబించారు. మధ్యలో అంబేద్కర్ సెంటరువద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. చివరగా సీపియరు సిటిజన్‌లను సన్మాంచారు. అలాగే యువ ఓటర్లుకు ఎపిక్ కార్డులు పంపిణీచేసారు. వ్యాసరచన, వక్తృత్వపోటీలు ముగ్గులు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. సబ్‌కలెక్టరు వినోదకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిదిలో 12,434 మంది క్రొ ఓటర్లను జాయిన్ చేసామని, 2,552 ఓట్లు డిప్లికేషన్‌వి తోలగివచడం జరిగిందపి. అలాగే నూతనంగా 44 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసామన్నారు. ఇ గవర్నెన్ సహకారంతో ఎతో పారదర్శకంగా జాటితాను తయారు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పి.ఓ నిషాంత్‌కుమార్ తాహసిల్దార్లు లక్ష్మీకళ్యాణి, వెంకటేశ్వరరావు, గెడ్డం శ్రీరాములు, ప్రిన్సిపాల్ కిరణ్ మూర్తి, ఎస్ఐ విజయబాబు, విద్యార్థులు ఎక్కువసంఖ్యలో పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో..

అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగంచేసుకోవాలని రాజమహేంద్రవరం సబ్-కలెక్టర్ సాయి కాంత్ వర్మ అన్నారు.జనవరి 25 వ తేదీ ని పురస్కరించుకుని జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్ట్స్ కళాశాల నుండి పుష్కరఘాట్ వరకు 3కె ను సబ్-కలెక్టర్ మరియు కమిషనర్ సుమిత్ కుమార్ గాంధీ జెండా ఊపి రన్ ను ఆర్ట్స్ కళాశాల వద్ద ప్రారంభించరు.ఈ సందర్భంగా సబ్-కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగలో రూపొందించిన విధంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని అన్నారు.ఓటు హక్కు వినియోగం వలన మంచి పాలకులను ఎన్నుకునే ఆవకాశం కలుగుతుందిని అన్నారు.ఓటు విలువ పై ప్రతి పౌరుడు అవగాహన కలిగివుండాలని తెలిపారు.ఎటువంటి అరహత లేకుండా 18 సం"నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా వారి పేర్లు నమోదు చేసుకుని ఎన్నికల సమయంలో తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఓటు చాలా విలువైనదని ఆవిలువలు కాపడవలసిన బాధ్యత ఓటర్ల పై ఉందని ఆయన అన్నారు.యువత ఓటు విలువను కాపాడుకొంటు ప్రజాసేవలకు ఉప యోగపడే నాయకులను ఎన్నుకోవాలని అన్నారు.ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు ప్రభుత్వం అన్ని అవకాశాలు కల్పిచటం జరిగిందిని ఓటు విలువను తెలుసుకొని తమ ఓటు హక్కు సక్రమంగా వినియోగించు కోవాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో కార్పొరేషన్ అదనపు కమీ షనరు సత్యనారాయణ,ఎస్.ఈ-ఓమ్ ప్రకాష్,డిప్యూటి కమిషనర్ రాజగోపాల్,వివిధ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు ఈ రన్ లో పాల్గొన్నారు.

ఆనం కళాకేంద్రంలో..

జాతీయ ఓటర్లదినోత్సవంను రాజమహేంద్రవరంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జాతీయ ఓటర్లదినోత్సవం పురస్కరించుకుని ఓటుహక్కు అవశ్యకతపై ర్యాలీలు, 3కె రన్, సమావేశాలు నిర్వహించి ఓటుహక్కు ప్రాధాన్యతను ప్రజాప్రతినిధులు, అధికారులు తెలియచేసారు. ఈ సందర్భంగా స్థానిక ఆనం కళాకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో నగరమేయర్ పంతం రజనీశేషసాయి సబ్ కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ, నగరపాలక సంస్థ కమీషనర్ సుమిత్ కుమార్ గాంధీ, డిప్యూటీ కమిషనర్ రాజ్ గోపాల్ పాల్గొని ఓటుహక్కు ప్రాధాన్యతను ఉద్బోదించారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును సద్వినియోగంచేసుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులు ఓటరుగా నమోదుచేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటుపై అవగాహనకలిగి ప్రజాసంక్షేమం కోరే ప్రతినిధులను ఎన్నుకోవడంలో తమ ఓటును వినియోగించుకోవాలని ఓటుప్రాధాన్యతపై అవగాహన కలిగిఉండడంతోపాటుతోటివారికి కూడా అవగాహన కలిగించేవిధంగా కృషిచేయాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో తమపాత్రనుసద్వినియోగం చేసుకోవాలని ప్రలోభాలకు లోనుకాకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. నగరం స్వచ్ఛసర్వేక్షణలో భాగస్వాములుకావాలన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను సత్కరించారు. వివిధపాఠశాలలు మరియు కళాశాల విద్యార్థులు సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆర్ట్స్ కళాశాల నుండి పుష్కరఘాట్ వరకు భారీ 3కెరన్‌కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్యసంస్థల ప్రతినిధి గంగిరెడ్డి, డాక్టర్ అరవింద్, సుధాకర్ కార్పోరేటర్లు కోసూరి చండీప్రియ, రెడ్డిపార్వతి, శ్రీనివాస్, తాశీల్థార్ ఇన్ చార్జీ పవన్ కుమార్, రామకృష్ణ మిషన్ వినిచ్చాలంద స్వామి,శ్రీమతి రమణాచౌదరి, శ్రీమతి చిట్టూరి ప్రభాకర్ చౌదరి , ఆర్ట్స్ కళాశాల ఆర్గనైజర్ వెంకటేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం రూరల్లో..

జంగారెడ్డిగూడెం రూరల్ మండలంలోని నిమ్మలగూడెం గ్రామంలో ఓటరు దినోత్సవ సందర్భంగా ఓటు హక్కు పొందిన వారికి గుర్తింపు కార్డులు టిడిపి నాయకులు చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొండ్రెడ్డి సోమ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు కావలసినవారు మీ సేవలో ఆన్లైన్ చేయించుకుని కొత్త ఓటును పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు తాని గడప నరేష్ ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కడియంలో..

జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా రాజమహేంద్రవరం రూరల్ కడియం నియోజకవర్గ లో శుక్రవారం కడియం దేవి సెంటర్లో మానవహారం నిర్వహించారు మొదటగా మండల పరిషత్ కార్యాలయం నుండి విద్యార్థులు రెవెన్యూ అధికారులు ఉపాధ్యాయులు జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు అనంతరం దేవి సెంటర్లో మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మార్గాన్ని లక్ష్మీ సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మానవులకు ప్రసాదించిన విశిష్ట అధికారాన్ని ఓటు హక్కు సాధించింది అటువంటి అమూల్యమైన ఓటు హక్కు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నమోదు చేయించుకోవాలని ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు ద్వారా రాజ్యాంగ ప్రతినిధులను ఎన్నుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెలుగుబంటి రఘురాం నాని ఎం డి వో కే రత్నకుమారి ఎం.ఆర్.ఓ కే రాజ్యలక్ష్మి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత చిలుకూరి శ్రీనివాస రావు వివిధ ప్రభుత్వ అధికారులు స్థానిక నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



కొత్తపేటలో..




రంపచోడవరంలో..



రాజమహేంద్రవరంలో..



రాజమహేంద్రవరంలో..



కాకినాడలో..



కాకినాడలో..



జంగారెడ్డిగూడెం రూరల్లో..



కడియంలో..

జయహో బిసి సభ నిర్వహించే అర్హత టిడిపికి లేదు

- బిసిలు కాపులు ఈ సభను బహిష్కరించాలి

- ఆర్‌పిసి వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం ప్రతినిధి : వెన్నుముకలేని నేతలతో రాజమండ్రిలో జయహో బిసి సభను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును కాపులు బిసిలు నమ్మవద్దని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పిలుపునిచ్చారు. శుక్రవారం రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేడా మాట్లాడుతూ జయహో బిసి సభను నిర్వహించే నైతిక హక్కు చంద్రబాబుకులేదన్నారు. నాలుగున్నరేళ్ళు బిసిలకు అన్యాయం చేసి ఇప్పుడు ఏమొఖం పెట్టుకుని బిసి సభను నిర్వహిస్తారని నిలదీసారు. టిడిపికి ముసుగు పార్టీలు, దళారీలు చంద్రబాబు నయ వంచనకు వంతపాట పాడవచ్చేమోగానీ బిసిలు ప్రజలు మాత్రం ఎట్టి పరిస్థితులలో నమ్మరన్నారు. ప్రత్యేక హెూదా, ప్యాకేజి విషయంలోనూ యూటర్న్‌లు తీసుకున్న తెలుగుదేశంపార్టీని నమ్మేపరిస్థితులు లేవన్నారు. రాజ్యాధికారం రావాలంటే ప్రధాన రాజకీయ పార్టీలు సిఎం అభ్యర్థిగా బిసిలు, కాపులను ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఎన్నికలలకు ముందు ప్రభుత్వ ఉద్యోగులకు ఇష్టాను సారంగా ప్రమోషన్లు ఇవ్వడం టిడిపి వంచనలో భాగమేనన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు, కాజువల్ లీవ్స్ వంటి నిధులను డ్వాక్రా సంఘాలకు బదలాయిస్తున్నారని మేడా ఆరోపించారు. ఉద్యోగులెవ్వరూ చంద్రబాబును నమ్మి ఓటు పరిస్థితులులేవన్నారు. ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు ఆర్‌పిసి తరపున పలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కాపులు, బిసిలకు తీరని ద్రోహం, అన్యాయం చేస్తున్నారన్నారు. కాపుల బిడ్డల భవిష్యత్‌తో ఆడుకోవద్దని పేర్కొన్నారు. సమావేశంలో ఆర్పీసీ నాయకులు ఆర్‌కె చట్టి, డివి రమణమూర్తి, లంక దుర్గాప్రసాద్, బర్ల ప్రసాద్, దుడ్డే త్రినాధ్, శరత్‌కుమార్, చిన్నారని, కొల్లి సిమ్మన్న పాల్గొన్నారు.

వైఎస్సార్ నవరత్నాలను దోచేస్తున్న బాబు



కోస్తా ఎన్ కౌంటర్, ఏలేశ్వరం : వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నవ రత్నాలను ఒక్కొక్కటిగా చంద్రబాబు దోసచేస్తున్నారని విమర్శించారు. మండలంలోని జె. అన్నవరం, తూర్పులక్ష్మీపురం గ్రామాల్లో నిన్ను నమ్మం బాబు చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైఎస్సార్సీపీ ప్రత్తిపాడు కో ఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. గ్రామంలో నిన్ను నమ్మం మోసాల బాబు అంటూ నినాదాలు చేస్తూ ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించారు. గ్రామంలోని ప్రజలు అడుగాడుగా పర్వత ప్రసాద్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వానికి వైఎస్సార్సీపీ ప్రకటించిన నవరత్నాలు పథకాలతో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. జగన్ ప్రవేశపెట్టిన నవ రత్నాల పథకాలు పేద, సామాన్య వర్గాల ప్రజల సంక్షేమానికి దోహదపడతాయన్నారు. జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అలమండ చలమయ్య, ఏలేశ్వరం పట్టణ అధ్యక్షులు శిడగం వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ లు సామంతుల సూర్యకుమార్, మూది నరుణస్వామి, బుదిరెడ్డి గోపి, యిజనగిరి ప్రసాద్, కోరాడ శ్రీను, సూది ప్రసాద్, కర్రోతు గాంధీ, గుమ్ములూరి వెంకటరమణ, సఖిరెడ్డి బుజ్జి, వసంత యోహాను, పైల శ్రీధర్, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్య దర్శనం



కోస్తా ఎన్ కౌంటర్, కరప : దేవాదాయశాఖ దివ్యదర్శనం పేరిట రాష్ట్రం లోని 9 పుణ్యక్షేత్రం లకు భక్తులను ఉచితం తీసుకు వెళుతొందని దీనిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు కోరారు. శుక్రవారం మండల కేంద్రం కరప నుంచి 4 ప్రత్యేక బస్సులలో 180 మంది భక్తులను పుణ్యక్షేత్రాలకు తీసుకు వెళ్లేందుకు ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డీ ఎల్ ఓ, తెలుగుదేశం ఏరియా కోఆర్డినేటర్ డి హెచ్ వి సాంబశివ రావు ఆధ్వర్యంలో 180 మంది భక్తులు స్థానిక వేణు గోపాల స్వామి ఆలయం నుంచి గోవింద నామాలు చెబుతూ ర్యాలీగా హై స్కూల్ గ్రౌండ్‌కి బయలుదేరారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు. సాధారణ భక్తుల్లా మొత్తం నడిచే గ్రౌండ్ కు చేరుకున్నారు బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. హిందూ ధర్మాన్ని విశ్వ వ్యాప్తం చేసేందుకు తిరుపతి, శ్రీశైలం, కాణిపాకం, సింగరాయకొండ, తిరుమల, శ్రీ కాళహస్తి, తదితర పుణ్యక్షేత్రాలకు ప్రభుత్వం మండలానికి నాలుగు బస్సులు పెట్టి ఉచితంగా తీసుకువెళ్లడమే కాక ఉచితంగా వీఐపీ దర్శనం చేయిస్తున్నారు అన్నారు. అదేవిధంగా పోలవరం, అమరావతి, అసెంబ్లీ సందర్శనకు ఉచితంగా తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజల మనోభావాలకు అనుగుణంగా దివ్య దర్శనం ఏర్పాటు చేశారని వచ్చే కాకినాడ రూరల్ మండలం నుంచి మరో నాలుగు బస్సుల్లో భక్తులను తీసుకువెళతామని తెలిపారు. దేవాదాయశాఖ సహాయ కమిషనర్ రమేష్ బాబు, ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 35 మండలాల్లో యాత్ర పూర్తయింది అన్నారు. ఏజెన్సీ, కోనసీమ మండలాలు పూర్తి అయినట్లు తెలిపారు. దివ్య దర్శనం భక్తులతో ప్రతిజ్ఞ చేయించారు. బస్సులకు ఎమ్మెల్యే దంపతులు జండా ఊపి ప్రారంభించారు. గోవింద నామాలు , అర్చకుల వేద పఠనంతో గ్రామం పులకించిపోయింది. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు వడ్డాది సత్తిబాబు, మోర్త మురళి వీరభద్ర రావు, సిబ్బంది చీరల శ్రీనుబాబు, రామారావు, దొరబాబు, రఘు బాబు, వీర్రాజు తదితరులు బస్సులు వెంట సెక్యూరిటీ గా వెళ్లారు. దివ్య దర్శనాలు కు వెళ్లడం తమ పూర్వజన్మ సుక ృతమని ఈ అవకాశం కల్పించిన దేవాదాయ శాఖ, ప్రభుత్వం ,ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాకర్ల బుజ్జి, దేవు వెంకన్న, నల్లా అన్నవరం, గుబ్బల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ తృప్తికి మించిన అవార్డులు రివార్డులు లేవు : డిఎస్పీ భరత్ మాతాజీ

కోస్తాఎన్‌కౌంటర్, కడియం : ప్రజలకు ఉత్తమ సేవలందించిన అధికారులు ఇప్పుడు వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని ఉద్యోగులకు అంతకుమించిన అవార్డులు రివార్డులు గాని ఉండవని రాజమహేంద్రవరం డిఎస్పి అన్నారు కడియం పోలీస్ స్టేషన్లో మూడేళ్లపాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసి ఏలూరు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్కు బదిలీ అయిన ఎమ్ సురేష్ కు అభినందన సత్కారం స్థానిక పోలీస్ స్టేషన్లో జరిగింది ఎస్సై గౌరీ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మాట్లాడుతూ సీఐ సురేష్ దైవం గా పనిచేస్తూ రాష్ట్ర స్థాయి అధికారులతో ఉత్తమ ప్రశంసలు అందుకున్నా ఉత్తమ సి ఐ అని అన్నారు రాజమండ్రి టూ టౌన్ సిఐ ముక్తేశ్వరరావు ధవలేశ్వరం సిఐ బాల గౌరీ మాట్లాడుతూ చాకచక్యంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ అంకితభావంతో పనిచేసే సురేష్ తమలాంటి సిఐలు అందరికీ ఆదర్శం అన్నారు కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు చిలుకూరి శ్రీనివాస రావు రాయవరం ఎస్ఐ సురేష్ పోలీస్ సిబ్బంది సీఐ సురేష్ చేసిన సేవలకు గుర్తు చేశారు అనంతరం ఆయన్ని ఘనంగా సత్కరించి జ్ఞాపకను అందజేశారు.



బిసిల సంక్షేమమే టిడిపి ధ్యేయం



రజక కమ్యూనిటీ హాల్ ప్రారంభంలో ప్రజాప్రతినిధులు

కోస్తాఎన్‌కౌంటర్, భీమవరం : పేద ప్రజల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీని కోసం ఎంతో కృషి చేస్తున్నారని రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. శుక్రవారం 18వ వార్డు లోని రూ. 25 లక్షల ఎంపీ ల్యాండ్ నిధులతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ (రజకుల కమ్యూనిటీ హాల్)ను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), మునిసిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావు (చినబాబు)లతో కలసి ప్రారంభించిన అనంతరం ఆమె సభలో మాట్లాడారు. ఈ ప్రాంతంలో ఉన్న రజకులు తమకు కమ్యూనిటీ హాల్ కావాలని గత ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చినప్పుడు కోరడం జరిగిందని, వారికిచ్చిన హామీ మేరకు ఎంపీ నిధుల నుంచి రూ. 25 లక్షలు కేటాయించామన్నారు. ఎంతో ప్రయాసల కోర్చి మునిసిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేశారని, అంతే కాకుండా ఇటీవల విశాఖకు బదిలీ అయిన కలెక్టర్ కాటంనేని భాస్కర్ నిర్మాణానికి పూర్తి సహకారం అందించటం వల్లే నిర్మాణం జరిగిందని అన్నారు. టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని, వైస్ ఛైర్మన్ ముదునూరి సూర్య నారాయణరాజు బాధ్యత తీసుకుని ఎంతో చక్కగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేశారని, భవిష్యత్‌లో పైన మరో భవనం నిర్మించుకునే విధంగా పునాదులు వేశారని అన్నారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అంజిబాబు కూడా నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేందుకు సహకారం అందించారని గుర్తు చేశారు. మునిసిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావు (చినబాబు) మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మునిసిపాలిటీ నుంచి కూడా సుమారు 8 లక్షలను కేటాయించి పూర్తి చేయించామన్నారు. అందరి సహకారం వల్లే నిర్మాణం పూర్తయ్యిందని పేర్కొన్నారు. కొన్ని సమస్యలను రజక సంఘం తమ దృష్టికి తీసుకువచ్చారని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ మెంటే పార్థసారధి, అటవీ అభివృద్ధి శాఖ డైరెక్టర్ గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు), ఏఎంసి మాజీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, మునిసిపల్ వైస్ ఛైర్మన్ ముదునూరి సూర్యనారాయణరాజు, వార్డు కౌన్సిలర్ ఉండి మారెమ్మ తదితరులు మాట్లాడారు. ముందుగా కమ్యూనిటీ హాల్‌ను తోట సీతా రామలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ శ్రీనివాసరావు, డిఇ శ్రీకాంత్, పబ్లిక్ హెల్త్ డిఇ విజయ్, రజక సంఘం నాయకులు దొమ్మేటి నరసింహమూర్తి, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, దొమ్మేటి సుబ్బయ్య, నేదునూరి బాలగంగాధర తిలక్, పేరేపు వీర రాఘవులు, అమనాపు వెంకటేశ్వరరావు (బాబి), వీరాడ నరసింహ మూర్తి, మాచర్ల నాగేశ్వరరావు, చిటికెల వాసు, మునిసిపల్ కౌన్సిలర్లు పంతం సతీష్, పామర్తి వెంకట్రామయ్య, బొడ్డు దానయ్య, భూసారపు సాయి సత్యనారాయణ, చింతలపాటి సుబ్బరాజు, ప్రతిపక్ష నాయకుడు గాదిరాజు సత్యసుబ్రహ్మణ్యంరాజు (తాతరాజు), సీసాల రాజేశ్వరి, అల్లూరి నాగవల్లి, రాజేష్, యాతం నాగలక్ష్మి శ్రీను, కలిదిండి శ్రీనివాసవర్మ, మునిసిపల్ మాజీ ఛైర్మన్ మెరగాని నారాయణమ్మ, ఉప్పులూరి చంద్రశేఖర్, చెల్లబోయిన సుబ్బారావు, మిర్తిపాటి గుణ్ణేశ్వర రావు, మహ్మద్ ఖలీల్, గంటా త్రిమూర్తులు, మైలాబత్తుల ఐజాక్‌బాబు, యలమంచిలి శ్రీనివాస్, బొమ్మిడి వెంకటేశ్వరరావు, విజ్జురోతి రాఘవులు, షేక్ నసీమా బేగం, షబీనా బేగం, మాదాసు కనకదుర్గ, నరహరిశెట్టి రూపారాణి, మల్లువలస రఘుబాబు, చెల్లబోయిన గోవింద్, కొండ్రు శ్రీనివాసు, శానం ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

ఆర్టీసీ గ్యారేజీ వద్ద కార్మిక సంఘాల ధర్నా



కోస్తాఎన్‌కౌంటర్, భీమవరం : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ కార్యదర్శి బి.రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్టీసీ గ్యారేజీ వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా సందర్భంగా రాంబాబు మాట్లాడారు. వచ్చేనెల 10వ తేదీ నుంచి చేపట్టే సమ్మెలో భాగంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు వెంటనే వేతన సవరణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆటోలకు, ట్రాక్టర్లకు పన్నులు రద్దు చేసినందున ఆర్టీసీ ప్రజారవాణా సంస్థ అయినందున టాక్స్‌ను రద్దు చేయాలని ఆయన కోరారు. 55 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ రంగాలకు బడ్జెట్‌ను ఏ విధంగా కేటాయిస్తున్నారో అదే విధంగా ఆర్టీసీకి కూడా ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. డీజిల్ ధరలు పెరగడం వల్ల ఇప్పటికే ఆర్టీసీకి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుందని, అయినప్పటికీ ప్రయాణికులపై భారం పడకుండా బస్సులను నడుపుతున్నామని కేంద్ర ప్రభుత్వం డీజిల్‌పై మినహాయింపు ఇవ్వాలని కోరారు. కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా చేపడుతున్న ఈ సమ్మెకు ప్రతి కార్మికుడు మద్దతు పలకాలని, సమ్మెకు సమాయత్తం కావాలని ఆయన కోరారు. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లం నారాయణ మాట్లాడుతూ దశల వారీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని, సమ్మె గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. జెఏసి నాయకులు ఎంవి రావు కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ నాయకురాలు బి.అరుణ, ఎస్‌డబ్ల్యుఎఫ్ అధ్యక్షులు పివి రావు, ఎంఎల్ రాజు, కెఎస్ రావు, కె.రాంబాబు, బి.పద్మ, జివిఆర్ కృష్ణ, బిఎన్ కృష్ణ, ఎమ్మార్పీ రాజు, ఏజె రాజు, ఎంవి రావు, సిహెచ్‌బి రాజు, వి.వంశీ, వైవిఎన్ స్వామి, ఎన్.రమణ, కెపి కుమార్, సిహెచ్.రాజు, చినమిల్లి శ్రీనివాసులు, గెద్దం శ్రీను, నాగరాజు, మల్లుల సీతారాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే పట్టం కడుతుంది : ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



కోస్తా ఎన్‌కౌంటర్, రాయవరం : ప్రజలకు మా ప్రభుత్వం చేస్తున్న అభివృద్దే తిరిగి మా పార్టీని అధికారములోనికి తీసుకుని రావటానికి ప్రజలు సిద్దంగా వున్నారని అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. యీ రోజు అనపర్తిలో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో బూత్ కన్వీనర్స్‌లతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. రానున్న ఎన్నికల్లో ప్రతి బూత్ కన్వీనర్ కష్టపడి పనిచేయాలని తెలిపారు. యీ సందర్భముగా బూత్ కన్వీనర్‌లకు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మొబైల్‌ఫోన్స్ అందచేశారు. అనంతరం అనపర్తి ఎండిఓ ఆఫీసులో మండల ఎంపిపి, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, మండల, గ్రామస్థాయి అధికారులు, నాయకులతో నిర్వహించిన సర్వసభ్యసమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని ఆరో విడత జన్మభూమి కార్యక్రమములో ఉత్తమపనితీరును కనబరిచిన పంచాయితీ, రెవిన్యూ, అగ్రికల్చర్, వెలుగు, ఎడ్యూకేషన్ డిపార్టుమెంటులకు సంబందించిన అధికాలను, స్టాఫ్ సభ్యులను ఎమ్మెల్యే సన్మానించారు. యీ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరో విడద జన్మభూమి కార్యమ్రములో అధికారులు అందరు ఉత్తమమైన పనితీరును కనబరిచారని, అట్లే ప్రభుత్వం అందించే అన్ని పధకాలు ప్రజలకు చేరువయ్యేల చూడాలని, అర్హులు అయిన వారు అందరికి ప్రభుత్వ సంక్షేమ పధకాలు అందేల అందరు సహాకరించాలని కోరారు. అనంతనం గ్రామములో డ్వాక్రా భవనం ఏరియాలో నిర్వహించిన "గ్రామదర్శిని - గ్రామవికాసం" కార్యక్రమంలో పాల్గొని యింటి యింటికి తిరిగి ప్రభుత్వం నుండి వచ్చు పించన్లు సక్రమంగా అందుతున్నయా లేదా అని పింఛన్లుదార్లను అడిగితెలుసుకున్నారు. పింఛన్లు విషయంగాని, ప్రభుత్వ చేపడుతున్న యితర పధకాలు విషయంలో గాని ఎవ్వరికైన మీకు ఏమైన యిబ్బందులు వస్తే నేరుగా నన్ను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికే యీ గ్రామదర్శిని - గ్రామ వికాసం కార్యక్రమమని ఎమ్మెల్యే అన్నారు. యీ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పించన్లుదార్లుకు పించను రెట్టింపు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిదని, ట్రాక్టరు, ఆటోలకు టైక్స్ రద్దుచేశారని, రైతు రక్ష పధకం ప్రవేశపెడుతున్నారని, డ్వాక్రా మహిళలకు రూ.10,000/-లు ఆర్ధిక సాయం అందించటమే కాక వారికి మొబైల్‌ఫోన్స్ యిచ్చే కార్యక్రమం చేపెట్టబోతున్నామని మా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పధకాలు ప్రజలు అందరికి అందుతున్నాయని మా అభివృద్ధి చేసి ప్రజలు మాకు పట్టం కట్టడాటానికి సిద్దంగా వున్నారని తెలిపారు. యీ కార్యక్రమములో అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యులు సత్తి దేవదానరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కర్రి వెంకటరామారెడ్డి, మాజీ ఎయమ్‌సి చైర్మెన్ సిరసపల్లి నాగేశ్వరరావు, ప్రభుత్వ హస్పెటల్ చైర్మెన్ శ్రీనువాసరెడ్డి (దత్తుడు శ్రీను), డిసి చెర్మెన్ వెంకటరామారెడ్డి, ఎంపిటిసిలు, అధికారులు, గ్రామశాఖ నాయకులు, యితర నాయకులు, మహిళ సంఘ సభ్యులు, సాధికారమిత్ర సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

డెత్ ఎగ్జిబిషన్

- ఆనందాన్ని పంచే ఎగ్జిబిషన్లలో మృత్యునాదం
- భీమవరం జెయింట్ వీల్ ప్రమాదంలో యువకుడు మృతి
- నిబంధనలు పాటించని ఎగ్జిబిషన్ యాజమాన్యాలు
- అనుమతుల మంజూరులో అధికారుల చేతి వాటాలు
- ప్రజల ప్రాణాలతో చెలగాటాలు

ఆనందాన్ని.. ఆహ్లాదాన్ని పంచాల్సిన ఎగ్జిబిషన్లు మరణ మృదంగం మ్రోగిస్తున్నాయి. మామూళ్ళ మత్తులో ఇష్టా రీతిగా అధికారులు అనుమతులు ఇచ్చేస్తుంటే... ఎగ్జిబిషన్ యాజమాన్యాలు నిర్లక్ష్యంగా ఏర్పాట్లు సాగిస్తున్నాయి. ఫలితం.. అమూల్యమైన ప్రాణాలు.. ఎగ్జిబిషన్లలో ప్రమాదాలు, మృత్యునాదాలపై కోస్తాఎన్‌కౌంటర్ ప్రత్యేక కథనం..



కోస్తాఎన్‌కౌంటర్ ప్రతినిధి/భీమవరం, రాజమహేంద్రవరం : చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ ఆనందాన్ని పంచేవి.. ఎగ్జిబిషన్లు. ఇక్కడ చిన్న పిల్లలు ఆడుకునేందుకు రకరకాల ఆట వస్తువులు, పరికరాలు ఉంటాయి. అలాగే గాల్లో తేలిపోయి.. ఆకాశంలో ఆనందాన్ని, ఉత్సాహాన్ని పొందే జెయింట్‌వీల్, టోరా టోరా వంటివి భారీ ఆట వస్తువులు ఉంటాయి. సాయం సమయాల్లో సేద తీరేందుకు చాలా మంది ఈ తరహా ఎగ్జిబిషన్లకు తమ పిల్లలను తీసుకుని వెళ్తూ ఉంటారు. ఇక్కడ ప్రవేశ రుసుము 30 రూపాయల నుంచి 50 రూపాయల వరకు పెడ్తూ ఉంటారు. లోపలికి వెళ్ళిన తరువాత రకారకాల రూపాల్లో చేతి చమరు వదులుతుంది. ఇక్కడ వరకు పర్వాలేదు. కాని ఎగ్జిబిషన్లలో జరుగుతున్న ప్రమాదాలు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయి. తాజాగా పశ్చిమగోదావరంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో జెయింట్ వీల్ పైన నుంచి పడి ఒక యువకుడు మృత్యువాత పడ్డాడు. మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. జెయింట్ వీల్ పైకి పిల్లలను ఎక్కిస్తున్న క్రమంలో ప్రమాదం జరిగి ఒక యువకుడు మరణించాడు. ఈ ఘటన ఆ ప్రాంతంలో సంచలనం రేపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిబిషన్లలో ఈ తరహా ప్రమాదాలు కొన్నేళ్ళుగా జరుగుతూనే ఉన్నాయి. వీటిపై సరైన చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించలేదు. ముఖ్యంగా ఎగ్జిబిషన్లలో ఏర్పాటు చేసే వస్తువులు, పరికారల విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఏ మాత్రం పాటించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జెయింట్‌వీల్, టోరా టోరా తదితర ఆడుకునే పరికరాల బిగింపు సక్రమంగా ఉండడం లేదన్న వాధన వినిపిస్తోంది. ఈ కరణంగానే ఎగ్జిబిషన్ల సమయాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటూ అనేక మంది గాయాల పాలవుతున్నారు అన్న వాదన వినిపిస్తోంది. భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల లూధరన్ హైస్కూల్ గ్రౌండ్ నందు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ నందు గల జైంట్ వీల్ వద్ద పనిచేస్తున్న జయ వరపు ఆనంద పాల్ తండ్రి శ్రీను, 16సంవత్సరాలు, కాపు, రెస్ట్ హౌస్ రోడ్డు, భీమవరం మరియు సబ్బు సత్యనారాయణ తండ్రి ఏసోబు, 18 సంవత్సరాలు, యాదవ, చిన్న పేట, భీమవరం అనువారు జైంట్ వీల్ ఎక్కుటకు వచ్చు కష్టమర్స్ ని అక్కడ ఉండి ఎక్కించుట కు పని చేస్తున్నారు. వీరు అక్కడ డ్యూటీ చేస్తూ జైంట్ వీల్ నందు ఎక్కి సుమారు పది అడుగుల ఎత్తు వరకు వెళ్లి దిగుటకు ప్రయత్నిస్తుండగా ప్రమాదవశాత్తు ఇద్దరూ క్రిందపడి పోయినారు. ఈ ప్రమాదంలో జయవరపు ఆనంద పాల్ అను అతను తలకు గాయంఅయినందున వెంటనే భీమవరం హాస్పిటల్‌కి తీసుకుని వెళ్లగా సుమారు చనిపోయినాడు. సబ్బు సత్యనారాయణ అను అతనికి చిన్న చిన్నగాయములు తగిలినవి. రిపోర్టు రావలసి ఉన్నది. వన్ టౌన్ ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

26న నారెడ్ కో ప్రారంభం

-ముఖ్యఅతిథిగా డిప్యూటీ సిఎం చినరాజప్ప హాజరు

కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం ప్రతినిధి : బిల్డర్స్ కోసం మంచి వేదికగా ఏర్పాటు చేసిన నారెడ్ కో అనే సంస్థను 26 వ తేది శనివారం రాజమహేంద్రవరంలో ప్రారంభిస్తున్నామని అధ్యక్షులు నామినేని ప్రమోద్‌కుమార్ వెల్లడించారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇతర కమిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో తమ నారెడ్ కోకు 8 ఛాప్టర్లు ఉన్నాయన్నారు. శనివారం సాయంత్రం 6 గంటలకు రాజమహేంద్రవరం షెల్టన్ హెటల్‌లో నారెడ్ కో సంస్థను ప్రారంభిస్తారని వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హెూం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ముఖ్య అతిధిగా హాజరవుతారని తెలిపారు. ప్రత్యేక అతిధులుగా ఎంపీ మాగంటి



మురళీమోహన్, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, గుడా చైర్మన్ గన్ని కృష్ణ, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, పెందుర్తి వెంకటేష్, ఎస్‌విఎస్‌ఎన్ వర్మ, కమిషనర్ సుమిత్ కుమార్ గాంధీ, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ వి.రాముడు, గుడా వైస్ చైర్మన్ డాక్టర్ ఆర్.అమరేంద్రకుమార్ హాజరవుతారని వెల్లడించారు. క్రెడాయ్‌తో కలిసి పలు అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. ఎవరైనా నారెడ్ కో కుటుంబంలో సభ్యులుగా చేరవచ్చన్నారు. కాగా రాష్ట్ర విభజన తరువాత బిల్డర్లకు చాలా కష్టాలు వచ్చాయని, ప్రస్తుతం నెమ్మదిగా కోలుకుంటున్నారని పేర్కొన్నారు. నోట్లరద్దు, జిఎస్‌టి వల్ల బిల్డర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. విలేకరుల సమావేశంలో వైస్ ప్రెసిడెంట్‌లు కాట్రు మల్లికార్జునరావు,జనరల్ సెక్రటరీ కొడవలి ఎన్‌వివి నరేష్,జాయింట్ సెక్రటరి కాకర్ల అభిమన్యుడు, కోశాధికారి కూచిపూడి శ్రీనివాసరావు, సభ్యులు బొల్లు శ్రీనివాసబాబు పాల్గొన్నారు.

గణతంత్రమా.. ఏదీ నీ చిరునామా ?

కోస్తా ఎన్‌కౌంటర్, కాకినాడ రూరల్ : రిపబ్లిక్ డే అంటే క్యాలెండర్‌లో ఎర్రని అక్షరాలతో కనిపించే ఓ సెలవు దినం మాత్రమే కాదు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన రోజు. నియంత ృత్వ పాలకుల కనుసన్నల నుండి భారత ప్రజలు రాజ్యాంగం ఆసరాగా స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు బాసటగా నిలిచిన రోజు. అంతటి ప్రాముఖ్యతను సంతరించుకున్న జనవరి 26ను నేడు మనం ఎలా గుర్తుచేసుకుంటున్నాం? రిపబ్లిక్ డే ప్రాధాన్యతను నేటి భారత పౌరులందరూ ఎలా స్మరించుకుంటున్నారు? యువతకు విద్యార్థి దశ నుండే భారత రాజ్యాంగం గురించి విషయ పరిజ్ఞానం అందించగలుగుతున్నామా? ఇలాంటి అంతుచిక్కని ప్రశ్నలను రిపబ్లిక్ డే సందర్భంగానైనా ఓసారి గుర్తుచేసుకుందాం!!

జనవరి 26, 1950. భారత రాజ్యాంగం ద్వారా భారతదేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చిన రోజు. అంటే స్వాతంత్ర్య భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. 42వ రాజ్యాంగ సవరణలో భాగంగా ఈ రోజు నుంచే సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా మారింది. భారత ప్రభుత్వ నిర్మాణ ప్రక్రియ ఎలా ఉండాలి? పరిపాలన ఎలా జరగాలి? అనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించింది. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం, మతపరమైన స్వేచ్ఛ, ఆలోచనా స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛ, హెూదాలోనూ, అవకాశాలలోనూ సమానత్వం ఇలా దేశ ప్రజలకు అనేక హక్కులను కల్పించేలా రాజ్యాంగంలో పొందుపరిచారు. అలా రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటి నుండి నేటి వరకూ ఏటా ఈ రోజును దేశం నలుమూలలా ఘనంగా ఓ వేడుకలా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ సెలవు దినంగా ప్రకటించారు. అయితే ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్యను అందించాలని రాజ్యాంగం చెబుతోంది. దేశంలో అది ఎంతవరకు అమలవుతోందనేది ప్రశ్నార్థకమే.

ఇటీవల 'యాస్పైరింగ్ మైండ్' విడుదల చేసిన 'నేషనల్ ఎంప్లాయబిలిటీ రిపోర్టు' ప్రకారం 80 శాతం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు ఉద్యోగాలకు పనికిరారని తేల్చింది. ఇది దేశంలోని విద్యా ప్రమాణాల దుస్థితికి ఓ నిదర్శనం. నాణ్యమైన విద్యను అందించే విషయంలో పాలకులు బాధ్యతను విస్మరిస్తున్నారనడానికి ఈ రిపోర్ట్ ఓ ఉదాహరణ. ఇలాంటి ఎన్నో అంతుచిక్కని ప్రశ్నలకు సమాధానాలు భారత రాజ్యాంగంలో స్పష్టంగా విశదీకరించారు. అయితే భారత రాజ్యాంగం గురించిన విషయాలు పాఠ్యాంశాలలో చేర్చితే విద్యార్థి దశ నుండే యువత ఎక్కడ తమను ప్రశ్నిస్తారో అనే భయంతోనే వాటిని పాలకులే దూరంగా ఉంచుతున్నారనే విషయం బహిరంగ సత్యం. 'మన దేశానికి యువతే బలం.. మరిన్ని స్టార్టప్‌లు రావాలి' అంటూ మైకుల ముందు ఊదరగొడుతోన్న నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలి. అనేది ప్రజాతంత్రుల వాదన. గణతంత్ర దినోత్సవం అంటే హంగులూ, ఆర్భాటాలతో ఉపన్యాసాలు ఇవ్వడం కాదు, ముందుగా భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలి.. తెలుసుకునేలా చేయాలి



గణతంత్ర చరిత్ర

ఒక దేశపు రాజ్యాంగ అమలు ప్రారంభమైన రోజున ఆ దేశం గణతంత్ర దేశంగా ప్రకటించుకుని, జరుపుకునే జాతీయ దినోత్సవమే 'రిపబ్లిక్ డే'. భారతదేశంలో మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన 26 జనవరి 1950 ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ రోజున బ్రిటీష కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దయిపోయి, భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పాటైంది. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. దేశానికి రాజ్యాంగం తయారుచేయటానికి రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది. దీనికి అధ్యక్షులుగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. 1947 ఆగస్టు 29న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఛైర్మన్‌గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పడింది. రాజ్యాంగం తయారు చేయడానికి ఎంతోమంది మేధావులు ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, ప్రజాస్వామ్య విధానంగా రూపుదిద్దారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తించబడింది. అలా తయారైన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26, నుంచి అమలుపరచడంతో భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా రూపొందడంతో పరిణామ దశ పూర్తయ్యింది.

వివిధ దేశాల్లో గణతంత్ర దినోత్సవం జరుపుకొనే రోజు

ఇటలీ - జూన్ 2	అజర్‌బైజాన్ - మే 28 (1918)	కెన్యా- డిసెంబరు 12 (1963, మ్హూరి దినం)
చైనా- అక్టోబర్ 10	బుర్కినా ఫాసో- డిసెంబరు 11 (1958),	లిథువేనియా- మే 15 (1920,
రొడీషియా- అక్టోబరు 24	అప్పర్ వోల్టా ఫ్రెంచి సమూహంలో రిపబ్లిక్ అయినది.)	ఇంకో పేరు లిథువేనియా
కజకిస్తాన్-అక్టోబరు 25	తూర్పు జర్మనీ-అక్టోబరు 7	రాజ్యాంగ శాసనసభ దినము)
మాల్దీవులు-నవంబర్ 11	గాంబియా-ఏప్రిల్ 24 (1970)	నేపాల్ - మే 28 (2008)
బ్రెజిల్ -నవంబర్ 15	గ్రీసు-జూలై 24 (1974)	నైగరి - డిసెంబరు 18 (1958)
యుగోస్లేవియా-నవంబర్ 29	ఘనా-జూలై 1 (1960)	ఉత్తర కొరియా - సెప్టెంబరు 9 (1948)
మాల్టా-డిసెంబరు 13	గయానా-ఫిబ్రవరి 23 (1970,	పాకిస్తాన్ - మార్చి 23 (1956)
నైజరీయ -డిసెంబరు 18	ఇంకో పేరు మష్రమాని)	పోర్చుగల్ - నవంబర్ 15 (1991)
రొమానియా-డిసెంబరు 8	ఐస్‌లాండ్ - జూన్ 17 (1944)	సియెర్రా లియోన్- ఏప్రిల్ 27, (1961)
అల్బేనియా-జనవరి 11 (1946)	ఇరాన్ -ఏప్రిల్ 1	ట్యునీషియా- జూలై 25, (1957)
ఆర్మేనియా -మే 28 (1918)	ఇస్లామిక్ రిపబ్లిక్ డే ఇరాక్ - జూలై 4	టర్కీ- అక్టోబరు 29 (1923)

Printed, Published and Owned by **Jillella Kaladhara Babu,** Published at D.No. 4-15 Subbaraopeta, Rajahmundry, PIN CODE :533103, East Godavari District, Andhra Pradesh and Printed at Neo Press D.No.6-84, Saibaba Puntha Road, Hukumpet, Rajahmundry, PIN CODE :533103, East Godavari District. Andhra Pradesh. Editor : **Jillella Kaladhara Babu**, RNI No. 74435/2016. Ph. 8919754345. Email : costaencounter@gmail.com. AP POSTAL H/RMY/101/2018-20